- రైతులకు త్వరలో డిజిటల్ ఐడీలు.. కేంద్రం ప్రకటన
- లోయలో పడ్డ బస్సు.. నలుగురు జవాన్ల దుర్మరణం
- ప్రైమరీ టీచర్ పోస్టుకు బీఈడీ అర్హత కాదు: సుప్రీం
- అగ్నివీర్ పథకంలో మార్పులు.. కేంద్రం దిద్దుబాటు
- మర మనుషులూ అబద్ధాలు ఆడతారు!

..లోపలి పేజీల్లో



మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

శుక్రవారం FRIDAY 6.9.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4 Pages: 12+4 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 93 ‖ వెల (Price) రూ.6.50 | తదియ

శుక్రవారం, సూర్యోదయం: 6-03, సూర్యాస్తమయం: 6-25. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం వర్ష రుతువు భాద్రపద మాసం శుక్ల పక్షం తిథి: తదియ పగలు 3-01 వరకు. నక్షత్రం: హస్త ఉదయం 9-25 వరకు, తదుపరి చిత్త. వర్జ్యం: సాయంత్రం 6-29 నుంచి రాత్రి 8-17 వరకు. రాహుకాలం: ఉదయం 10-41 నుంచి పగలు 12-14 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-32 నుంచి ఉదయం 9-21 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 12-38 నుంచి పగలు 1-28 వరకు. అమృతకాలం: తెల్లవారుజామున 5-19 నుంచి మర్నాడు ఉదయం 7-08 వరకు. హరితాళిక గౌరీ వ్రతం.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


## • గురుకులం ఖాళీ!



నిర్వహణ వైఫల్యంతో గురుకులాలు ఖాళీ అవుతున్నాయి. సమస్యలపై రోజుకోచోట విద్యార్థులు ఆందోళనబాట పడుతున్నారు. అప్పటికీ ప్రభుత్వం, అధికార యంత్రాంగం స్పందించకపోతే.. ఈ బడి మాకొద్దు అంటూ గుడ్‌బై చెప్తున్నారు. రంగారెడ్డి జిల్లా నాదర్‌గుల్‌లో ఉన్న కందుకూరు గురుకులంలో ఇలాంటి పరిస్థితే నెలకొన్నది. ఇప్పటికే ఏడుగురు విద్యార్థులు టీసీ తీసుకొని వెళ్లిపోగా.. మిగిలినవారూ ఇంటిదారి పట్టే యోచనలో ఉన్నారు. గురువారం గురుకులానికి వెళ్లిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అక్కడి విద్యార్థుల అవస్థలు చూసి చలించిపోయారు. ›10

## ఆమరణ దీక్షలకు దిగుతాం

గురుకుల పార్ట్‌టైం, గెస్ట్ ఫ్యాకల్టీల స్పష్టీకరణ

రెండో రోజూ సొసైటీ కార్యాలయం ఎదుట ధర్నా

సమాధానం ఇవ్వకుండానే వెళ్లిపోయిన సెక్రటరీ

›10

## మేడం ఎక్కడో.. ఆ మేనేజర్ అక్కడే!

సోషల్ వెల్ఫేర్‌లో డిప్యుటేషన్‌పై ఎఫ్‌ఎం కిరణ్మయి

టెస్కో, ఆయుష్‌లోనూ ఇదే సెక్రటరీ వద్ద విధులు

అడ్డగోలుగా ఆరోపణలు..

కో ఆపరేటివ్ సొసైటీ విమర్శలు ›10

## • టీచర్ల కోసం లొల్లి!!




టీచర్స్‌డే రోజున టీచర్ల కోసం విద్యార్థులు రోడ్డెక్కారు. హైదరాబాద్ శేరిలింగంపల్లిలోని గౌలిదొడ్డి గురుకుల కాలేజీ విద్యార్థులు గురువారం ఆందోళనకు దిగారు. తాత్కాలిక అధ్యాపకులను తొలగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం వివాదాస్పదమవుతున్న వేళ లెక్చరర్లకు మద్దతుగా విద్యార్థులు తరగతులను బహిష్కరించి ధర్నా చేపట్టారు. 'విద్యాసంవత్సరం మధ్యలో సీనియర్ ఫ్యాకల్టీలను మార్చొద్దు.. మా భవిష్యత్తును ప్రశ్నార్థకం చేయొద్దు' అంటూ వారు నినాదాలు చేశారు. ›10

## పోలీసు పహారాలో జైనూర్

- వెయ్యి మందితో పటిష్ఠ బందోబస్తు
- 48 గంటల పాటు144 సెక్షన్ విధింపు
- మరో 4 ఏజెన్సీ మండలాల్లోనూ అమలు
- జిల్లాలో 30 యాక్ట్.. ఇంటర్నెట్ బంద్



కుమ్రం భీం జిల్లా కెరమెరి ఘాట్ వద్ద ఎమ్మెల్యే కోవ లక్ష్మిని అడ్డుకున్న పోలీసులు

- జైనూర్‌లోనే డీజీ, ఐజీ, ముగ్గురు ఎస్పీల మకాం
- అక్కడికి వెళ్లకుండా ఎమ్మెల్యే కోవలక్ష్మి అడ్డగింత
- ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ హౌస్ అరెస్ట్
- రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయొద్దు : తెలంగాణ పోలీస్
- ఘటనపై వివరాలివ్వాలని ఎస్టీ కమిషన్ ఆదేశం
- గాంధీ దవాఖానలో మంత్రి సీతక్క నిలదీత ›2



మహబూబాబాద్ జిల్లా కురవి మండలం సీతారాంతండాలో వర్షపు నీటిలో మునిగి జాలు పట్టిన వరి పంట

# 33% పంట దెబ్బతింటేనే నష్ట పరిహారం

సర్కారు విధివిధానాలు జారీ

## 12 లోగా వివరాలివ్వాలని ఏఈవోలకు ఆదేశం

హైదరాబాద్, సెప్టెంబర్ 5 (నమస్తే తెలంగాణ): ఇటీవల కురిసిన భారీ వర్షాలు, పోటెత్తిన వరదల కారణంగా పంటకు 33% నష్టం జరిగితేనే పరిహారం ఇవ్వాలని వ్యవసాయ శాఖ నిర్ణయించింది. ఈ మేరకు విధివిధానాలు ఖరారు చేస్తూ వ్యవసాయశాఖ డైరెక్టర్ గోపి గురువారం మార్గదర్శకాలు జారీచేశారు. అన్ని జిల్లాల వ్యవసాయాధికారులు దెబ్బతిన్న పంటల సమగ్ర గణన చేపట్టాలని ఆదేశించారు. వారం రోజుల్లోగా నివేదిక అందజేయాలని సూచించారు. మార్గదర్శకాలు ఇలా ఉన్నాయి..

పంట నష్టం జరిగిన ప్రతి వ్యవసాయ భూమిని ఏఈవోలు సందర్శించాలి. 33%, అంతకంటే ఎక్కువ నష్టం జరిగిన వాటి జాబితా తయారు చేయాలి. ఉద్యాన పంటల పంట నష్టాన్ని కూడా మండల వ్యవసాయాధికారే అంచనా వేయాలి. నష్టం అంచనాలను డీఏవోలు నిర్ధారించాలి. ఏడీఏలు తమ పరిధిలోని ప్రతి మండలంలో 25% క్షేత్రస్థాయిలో సందర్శించి ఏఈవోలు చేసిన పంట నష్టం అంచనాను ధ్రువీకరించాలి. జిల్లా వ్యవసాయాధికారులు ప్రతి మండలంలో 5% పంట నష్టం జరిగిన ›2వ పేజీలో

## పంటల బీమాపై సర్కారు ధోకా!

- వానకాలం నుంచి అమలు చేస్తామన్న ప్రభుత్వం
- ఇప్పటివరకు టెండర్లు కూడా పిలవని వైనం
- సీజన్ ముగియడంతో యాసంగికి వాయిదా
- కుంభవృష్టితో కొట్టుకుపోయిన పంటలు
- పంట బీమా ఉంటే రైతుకు ఆర్థిక భరోసా
- ఎకరాకు రూ.10 వేల సర్కారు సాయం
- ఏప్రిల్ పంట నష్టమే ఎగ్గొట్టిందని ఆరోపణ
- ఈ పంటనష్టం ఎప్పుడిస్తదోనని రైతుల ఆవేదన

›2

## సర్కారు వెనుకడుగు కొణతం విడుదల

డిజిటల్ మీడియా మాజీ డైరెక్టర్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు

ఉదయం ఇంటి నుంచి సీసీఎస్‌కు తరలింపు.. 8 గంటల పాటు విచారణ

తెలంగాణ వాదుల నుంచి వ్యతిరేకత.. తరలివచ్చిన బీఆర్‌ఎస్ నాయకులు

ఏ ఆధారాలతో పట్టుకెళ్లారంటూ నిలదీత.. సమాధానం చెప్పని పోలీసులు

అక్రమ కేసులో దిలీప్‌ను అరెస్ట్ చేశారంటూ ప్రచారం.. రోజంతా హైడ్రామా

వ్యతిరేకతతో దిగివచ్చిన సర్కార్..చివరికి 41 సీఆర్‌పీసీ నోటీసులిచ్చి విడుదల



హైదరాబాద్/సిటీబ్యూరో సెప్టెంబర్ 5 (నమస్తే తెలంగాణ): తెలంగాణ డిజిటల్ మీడియా మాజీ డైరెక్టర్, తెలంగాణవాది కొణతం దిలీప్‌ను గురువారం ఉదయం నిర్బంధంలోకి తీసుకున్న పోలీసులు రాత్రి పొద్దుపోయాక 41 సీఆర్‌పీసీ కింద నోటీసులు ఇచ్చి విడిచిపెట్టారు. అంతకుముందు పెద్ద హైడ్రామా నడిచింది. దిలీప్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు బషీర్‌బాగ్‌లోని సీసీఎస్ భవన్‌లో నిర్బంధించారు. ఆయన కుటుంబ సభ్యుల ద్వారా విషయం తెలుసుకున్న బీఆర్‌ఎస్ నేతలు జగదీశ్‌రెడ్డి, ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్, పెద్ది సుదర్శన్‌రెడ్డి, దాసోజు శ్రవణ్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేక్, పీ కార్తీక్‌రెడ్డి, క్రిశాంక్ సహా పలువురు పార్టీ సీనియర్ నేతలు సీసీఎస్‌కు చేరుకున్నారు. దిలీప్‌ను ఎందుకు నిర్బంధించారని ప్రశ్నించారు. పోలీసుల నుంచి సరైన సమాధానం రాకపోగా దురుసుగా ప్రవర్తించారు. దీంతో పోలీసులు, బీఆర్‌ఎస్ నేతలకు మధ్య వాగ్వాదం జరిగింది. దిలీప్‌ను విడుదల చేసేంత వరకు అక్కడే ఉంటామంటూ నిరసనకు దిగారు. దీంతో సీసీఎస్ వద్ద ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. మరోవైపు, దిలీప్‌ను ప్రశ్నించిన పోలీసులు అనంతరం మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరుస్తారని అందరూ భావించారు. అయితే, దిలీప్ నిర్బంధంపై సర్వత్ర విమర్శలు వ్యక్తం కావడంతో వెనక్కి తగ్గిన పోలీసులు అనూహ్యంగా 41 సీఆర్‌పీసీ కింద ›3వ పేజీలో



## ఆరుగురు మావోయిస్టుల ఎన్‌కౌంటర్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎదురుకాల్పులు

మృతుల్లో అగ్రనేత లచ్చన్న దంపతులు

జనజీవనంలోకి రావాలని డీజీపీ పిలుపు

ముగ్గురు మంత్రులదే బాధ్యత: ఆజాద్ ›10

## స్థానికతను తేల్చండి



మార్గదర్శకాలు రూపొందించి ప్రవేశాలు చేపట్టాలి


తెలంగాణ వారంతా స్థానిక కోటా కింద అర్హులే

నిబంధన 3(ఎ)ను రద్దు చేస్తే వారికి అన్యాయం

మెడికల్ అడ్మిషన్లపై హైకోర్టు కీలక తీర్పు

హైదరాబాద్, సెప్టెంబర్ 5 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలోని వైద్య కళాశాలల్లో ప్రవేశాలు పొందేందుకు స్థానికులకు అవకాశం కల్పించాల్సిందేనని హైకోర్టు తేల్చి చెప్పింది. రాష్ట్రంలో శాశ్వత నివాసం ఉంటున్న స్థానికులకు మెడికల్, డెంటల్ కాలేజీల ప్రవేశాల్లో అవకాశం కల్పించాలని గురువారం తీర్పు చెప్పింది. మెడికల్ ›2వ పేజీలో

## నిఘా నీడలో మంత్రులు!



- నేతలు, అధికారుల కదలికలపైనా కన్ను
- ప్రత్యేక విభాగంతో నిరంతర నిఘా
- ఢిల్లీలో నేతల కదలికలపైనా సర్వైలెన్స్
- తనపై ఎవరైనా ఫిర్యాదు చేసినట్టు తెలిస్తే.. ఆస్థాన మీడియాలో వ్యతిరేక కథనాలు

హైదరాబాద్, సెప్టెంబర్ 5 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో ఇప్పుడంతా నిఘా రాజ్యం నడుస్తున్నది. మంత్రులు, కీలక నేతలపై నిరంతర నిఘా కొనసాగుతున్నట్టు సమాచారం. ముఖ్యంగా కొందరు మంత్రుల కదలికలను తెలుసుకునేందుకు పోలీసు శాఖలోని నిఘా విభాగం ఆధ్వర్యంలో ప్రత్యేక దళాన్ని నియమించినట్టు కాంగ్రెస్ వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతున్నది. కీలక పోస్టుల్లో ఉన్న అధికారుల కదలికలనూ నిరంతరం గమనిస్తున్నారని తెలుస్తున్నది. ప్రభుత్వం ఏర్పడిన కొత్తలో తమ ప్రభుత్వంలో మంత్రులపై, అధికారపార్టీ ఎమ్మెల్యేలపై నిఘానే ఉండదని, ఎల్లడలా స్వేచ్ఛ ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పిన విషయం తెలిసిందే. అయితే, ఇప్పుడు సీన్ రివర్స్ అయ్యిందని పలువురు కాంగ్రెస్ నేతలు సన్నిహితుల వద్ద వాపోతున్నారు. గడిచిన ›6వ పేజీలో

## 42% కోటా ఉత్తమాటే?

- బీసీ రిజర్వేషన్ పెంచకుండానే స్థానిక ఎన్నికలు?
- పార్టీల వారీగా సీట్లిద్దామనే ప్రతిపాదన తెరపైకి
- కోర్టుకెళ్లి అనుమతి తీసుకునే యోచనలో సర్కార్
- కొత్త బీసీ కమిషన్ ఏర్పాటు చేస్తే మరింత జాప్యం
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వైఖరితో గందరగోళం
- బీసీల పోరాటంపై పట్టింపేది?: ప్రజాసంఘాలు ›6

## అలీ చెరువు విలవిల్లా!



- నిక్షేపమైన నీటి వనరును చెరపట్టిన రియల్‌ఎస్టేట్ సంస్థ
- ఎఫ్‌టీఎల్‌తో పాటు బఫర్‌లోనూ యథేచ్ఛగా విల్లాల నిర్మాణం
- ఇష్టానుసారంగా క్లబ్‌హౌస్‌లు, స్విమ్మింగ్‌పూల్ ఏర్పాటు ›2
- గతంలో ఇక్కడే బీహార్ ఎమ్మెల్యేలతో క్యాంపు పెట్టిన కాంగ్రెస్
- ఆ సందర్భంగా సీఎం రేవంత్ రాకతో సర్కారు నిధులతో రోడ్డు
- నోటీసులు అంటూ కాలయాపన చేస్తున్న నీటిపారుదలశాఖ
- హైడ్రా పరిధికి రాకున్నా లేఖ రాశామంటూ చేతులెత్తేసే యత్నం

## కౌన్ బనేగా సీఎం?

- కర్ణాటక కాంగ్రెస్‌లో తీవ్రమవుతున్న కుర్చీలాట
- పదవి కోసం డీకే శివకుమార్ తీవ్ర ప్రయత్నాలు
- రేసులోకి సతీశ్ జార్కిహోళి.. ఢిల్లీలో చర్చలు
- సీఎం మార్పుపై సమీకరణాల బేరీజులో కాంగ్రెస్
- హైకమాండ్ పరిశీలనలో ఖర్గే, పరమేశ్వర పేర్లు
- మంత్రులకు విందు ఇచ్చిన సీఎం సిద్ధరామయ్య
- కుర్చీ కాపాడుకునేందుకు చివరి ప్రయత్నాలు? ›7

